# అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

*The Pride of Telugu national daily*





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ గురువారం 24- 9- 2026 సంపుటి : 6 సంచిక : 225 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00




# రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ

**జెన్‌కోకు నాసిరకం బొగ్గు వల్లే ఉత్పత్తి విఘాతం,, రేవంత్ పాలనలో విద్యుత్తు అస్తవ్యస్తం**

**థర్మల్ పవర్ స్టేషన్లలో నిజానిజాలు తేల్చేందుకు నేడు బీఆర్ఎస్ బృందాల పరిశీలన: కేటీఆర్**

**రాష్ట్రంలో 1980 నాటి పరిస్థితులు దాపురించాయ్**

- జెన్‌కోకు సింగరేణి నాసిరకం బొగ్గు సరఫరాతో రూ.2,900 కోట్ల ప్రజాధనం వృథా అయింది
- పవర్ సెంటర్లలో సామర్థ్యం ఉన్నా ఎందుకు ఉత్పత్తి చేయడం లేదో వాస్తవాలు తెలుసుకుంటం
- ఎక్కడా ఆరు గంటలు మించి కరెంట్ ఉంటలేదు
- సింగరేణికి సర్కార్ రూ.52 వేల కోట్ల బకాయి
- విద్యుత్తుపై లక్ష కోట్లు వెచ్చించిన కేసీఆర్ సర్కార్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్ 23
**అభ్యుదయం**

రాష్ట్రంలోని రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలనే డిమాండ్‌తో బీఆర్ఎస్ సీనియర్ నేతల ఆధ్వర్యంలో ఆరు బృందాలు గురువారం విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల పరిశీలనకు వెళ్తాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ప్రకటించారు. తెలంగాణలోని థర్మల్ పవర్‌స్టేషన్లలో నిజానిజాలను తేల్చడానికి ఈ బృందాలు వెళ్తాయని, కేంద్రాల్లో సామర్థ్యం ఉన్నా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఎందుకు విద్యుత్తును ఉత్పత్తి చేయడం లేదో ఈ బృందాలు పరిశీలిస్తాయని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో 4,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, 400 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారని విమర్శించారు. 270 మెగావాట్ల విద్యుతు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్‌లో ఉత్పత్తి నిలిచిపోయిందని, నాణ్యత లేని బొగ్గు సరఫరా వల్ల రూ. 2,900 కోట్ల ప్రజాధనం వృథా అయిందని దుయ్యబట్టారు. తెలంగాణ జెన్‌కో ద్వారా సింగరేణికి రూ. 52 వేల కోట్లు బకాయి పడిందని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, విద్యుత్తు రంగంలో మిస్‌మేనేజ్‌మెంట్, సింగరేణి-జెన్‌కో మధ్య ఆర్థిక వ్యవహారాల్లో గందరగోళమే కారణమని విమర్శించారు. తెలంగాణభవన్‌లో బుధవారం ఎమ్మెల్సీలు ఎల్ రమణ, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యేలు వివేకానందగౌడ్,

మిగతా 2లో

# శభాష్ సాయికుమార్..
## బాల్ బ్యాడ్మింటన్‌లో సత్తా

- బెస్ట్ ప్లేయర్ అవార్డుతో పాటు మూడో స్థానం.. జాతీయ పోటీలకు ఎంపిక
- బీసీ విద్యార్థిని అభినందించిన మంత్రి సవిత



తాడేపల్లి/అమరావతి సెప్టెంబర్ 23
**అభ్యుదయం**

బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన వినుకొండ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి దేవళ్ల సాయికుమార్‌ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయికుమార్, కోచ్ జూనా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ వై. రమేశ్‌లు మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు మార్కాపురంలో జరిగిన 11వ ఏపీ స్టేట్ సబ్ జూనియర్స్ బాల్

మిగతా 2లో

# ఉత్తరాంధ్ర సహా పలు జిల్లాలకు రెడ్ అలర్ట్, ఆకస్మిక వరదల హెచ్చరిక!



- వాయుగుండం ప్రభావంతో వణుకుతున్న ఆంధ్ర ప్రదేశ్
- రానున్న కొద్ది గంటల్లో విశాఖపట్నం మరియు ఒడిశాలోని గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం
- 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం

# వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి
## రైతుల పంట నిల్వకు భరోసా.

- 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాముకు.
- మంత్రి సీతక్క శంకుస్థాపన.
- ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలి.
- గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారులు.
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క.



గోవిందరావుపేట,**అభ్యుదయం**

తాడ్వాయి మండల కేంద్రంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరిరైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత నిల్వ సదుపాయంకల్పించేందుకు ప్రభుత్వం గోదాముల నిర్మాణం చేపడుతూ రైతన్నకు అండగా నిలుస్తోందని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. బుధవారం తాడ్వాయి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్య గోదాము నిర్మాణానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి భూమిపూజ చేశారు,

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూమండల రైతులకు ఉపయోగపడేలా 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాము నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర పంట ఉత్పత్తులను నిల్వ చేసేందుకు సరైన వసతులు లేక రహదారులపై ఆరబెట్టాల్సి అన్నారు, అంతేకాకుండా అకాల వర్షాలతో ధాన్యం తడిసి మొలకెత్తే పరిస్థితులు ఎదురవు

మిగతా 2లో



## రాష్ట్రంలో 3 రోజులు
# భారీ వర్షాలు..
### తీరం వైపు తీవ్ర వాయుగుండం

- నేటి అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణంవైపు తీరం దాటే చాన్స్
- పలు రాష్ట్రాల్లో నైరుతి నిష్క్రమణ

హైదరాబాద్, సెప్టెంబర్ 23

పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నదని హైదరాబాద్ వాతావారణశాఖ తెలిపింది. గోపాల్‌పురం-కళింగ పట్టణానికి సమీపంలో తీవ్ర వాయుగుండంగా బలపడి బుధవారం అర్ధరాత్రి కళింగపట్నం దక్షిణ తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో తెలంగాణలో గురు, శుక్రవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని పేర్కొన్నారు.

# జూరాలకు నీటి విడుదలకు కర్ణాటక సీఎం సానుకూల స్పందన

- రెండు దఫాలుగా కర్ణాటక సీఎంతో భేటీ అయిన మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులు
- జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎంకు వివరించిన మంత్రులు
- 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని కర్ణాటక సీఎం హామీ
- తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కర్ణాటక ప్రభుత్వ సహకారం
- రేపు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం

మిగతా 2లో



**అభ్యుదయం** సెప్టెంబర్ 23హైదరాబాద్ ప్రతినిధి

జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల, దక్షిణ తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో నిన్న సాయంత్రం, ఇవాళ ఉదయం కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిసి పరిస్థితులను వివరించామని తెలంగాణ మంత్రులు తెలిపారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో జరిగిన సమావేశంలో ఎల్‌నినో ప్రభావం, జూరాల ప్రాజెక్టు వద్ద నీటి మట్టం, సాగునీటి కోసం ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించామని తెలిపారు. తెలంగాణ రైతుల పరిస్థితిని ముఖ్యమంత్రి సానుకూలంగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రతినిధుల విజ్ఞప్తిపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వెంటనే ఆ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. చలువరాయస్వామి, కర్ణాటక ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. షాలిని రాజనీష్‌తో మాట్లాడి, తెలంగాణకు సహాయం చేయాలని, వీలైనంత త్వరగా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటకలోనూ నీటి కొరత,

## శభాష్ సాయికుమార్.. బాల్ బ్యాడ్మింటన్‌లో సత్తా

బ్యాడ్మింటన్ పోటీల్లో సాయికుమార్ బెస్ట్ ప్లేయర్ అవార్డుతో పాటు మూడో స్థానం సాధించాడు. దీంతో ఆంధ్రప్రదేశ్ తరఫున జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.వచ్చే నెల 3వ తేదీ నుంచి ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న జాతీయ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఏపీ తరఫున పాల్గొననున్నట్లు సాయికుమార్ మంత్రికి వివరించాడు. బాల్ బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న సాయికుమార్‌ను మంత్రి సవిత సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.సాయికుమార్‌కు క్రీడా మెళకువలు నేర్పిన కోచ్ జూనా నాయక్‌ను, ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై. రమేశ్‌ను కూడా మంత్రి సవిత అభినందించారు.

## తెగిపడిన విద్యుత్ తీగలు.. నిలిచిపోయిన పలు రైళ్లు

తెనాలి సెప్టెంబర్ 23

తెనాలి రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే విద్యుత్ తీగలు తెగిపడటంతో ఒక్కసారిగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్టేషన్ సమీపంలో రైళ్లకు విద్యుత్ సరఫరా చేసే ఓవర్‌హెడ్ విద్యుత్ తీగలు అకస్మాత్తుగా తెగిపడటంతో రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. రైలు మార్గం పైనే విద్యుత్ తీగలు తెగిపడటంతో ముందస్తు జాగ్రత్తగా రైళ్లను నిలిపివేశారు. ఈ విద్యుత్ తీగల్లో సుమారు 25 వేల వోల్టుల విద్యుత్ సామర్థ్యం ఉండటంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అయితే తీగలు తెగిపడిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనతో తెనాలి రైల్వే స్టేషన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గుంటూరు--రేపల్లె మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుంటూరు నుంచి రేపల్లె వైపు వెళ్తున్న రైలును తెనాలి రైల్వే స్టేషన్ ఔటర్‌లోనే నిలిపివేసినట్లు సమాచారం. దీంతో రైలు ప్రయాణికులు కొంతసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## రేవంత్ పాలనలో అంధకారంలోకి తెలంగాణ




పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రులు తాటికొండ రాజయ్య, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

**కాంగ్రెస్ ఉన్నచోట కరెంట్ ఉండదు**

'కాంగ్రెస్ ఎక్కడుంటే అక్కడ కరెంట్ ఉండదు.. కాంగ్రెస్ కావాల్నా? కరెంట్ కావాల్నా? అని బీఆర్ఎస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు స్పష్టంగా చెప్పింది. ఇప్పుడు ప్రత్యక్షంగా ప్రజల ముందు కనిపిస్తున్నది. కేసీఆర్ పాలనలో వెలుగులు విరజిమ్మిన తెలంగాణలో రేవంత్ రాజ్యంలో మళ్లీ అంధకారం నెలకొన్నద'ని కేటీఆర్ ఉద్ఘాటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు కరెంటు అంటే ఒక విలాసవస్తువు కావచ్చు కానీ, తెలంగాణ ప్రజలకు మాత్రం ఓ జీవనరేఖ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యుత్తు రంగానికి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యమిచ్చారని, దేశంలో ఎక్కడాలేనివిధంగా విద్యుత్తురంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. +వశీస్త్రతీఖుజూష్ట్రఅషె =వటవతీవఅషెవ

**లక్ష కోట్లు వెచ్చించినం.. 24 గంటల కరెంట్ ఇచ్చినం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలో 7,778 మెగావాట్ల స్థాపిత విద్యుత్తు సామర్థ్యం ఉంటే, బీఆర్ఎస్ అధికారం నుంచి దిగిపోయేనాటికి 2023లో సుమారు 20,000 మెగావాట్లకు పెరిగిందని కేటీఆర్ తెలిపారు. విద్యుత్తు కోసం ఏకంగా రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టిన విషయాన్ని ప్రస్తావించారు. '400 కేవీ సబ్‌స్టేషన్లను 6 నుంచి 28కి, 220 కేవీ సబ్‌స్టేషన్లను 51 నుంచి 103కు పెంచినం. విస్తృతంగా థర్మల్ విద్యుత్తు ప్లాంట్లు పెట్టినం. సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి పెద్దపీట వేసినం.మొత్తంగా 19,472 మెగావాట్లకు పెంచినం. డిమాండ్‌కు మించి విద్యుత్తును ఉత్పత్తిచేసే స్థాయికి తీసుకెళ్లినం. దేశంలోనే 24 గంటల కరెంటు ఇచ్చిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్ది చరిత్ర సృష్టించినం' అని గణాంకాలు సహా వివరించారు. కేసీఆర్ పాలనలో భారతదేశంలోనే 91% పీఎల్ఎఫ్ (పవర్ లోడింగ్ ఫ్యాక్టర్) సాధించి 250 విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలకు బొగ్గు అందించిన ఘనత సింగరేణికే దక్కిందని చెప్పారు. కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదని నాడు తాము చెప్పిందే ఇప్పుడు జరుగుతున్నదని, కాంగ్రెస్ వచ్చింది.. కరెంటు పోయిందని వ్యాఖ్యానించారు.

## గోవిందరావుపేట మండల కేంద్రంలో గణేష్ ని ఊరేగింపులో కోలాటం వేస్తున్న మహిళలు.

గోవిందరావుపేట, సెప్టెంబర్ 2

గణేష నవరాత్రుల సందర్భంగా బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో ట్రాక్టర్ పై తరలిస్తున్న విఘ్నేశ్వరుని ఊరేగింపు కార్యక్రమంలో వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు వేయడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది, అంతేకాకుండా ఎప్పుడూ విగ్నేశ్వరుని ఊరేగింపులో పాల్గొనని వారంతా పాల్గొని వారి భక్తి భవాని చూపించుకోవడం ప్రతి ఆశ్చర్యపోయారు,

# జూరాలకు నీటి విడుదలకు కర్ణాటక సీఎం సానుకూల స్పందన



ఇబ్బందులు ఉన్నప్పటికీ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 10 రోజుల పాటు వారాబంధీ విధానంలో నీటిని విడుదల చేస్తామని కర్ణాటక సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, నీటిపారుదల శాఖ మంత్రి చలువరాయస్వామి, మాజీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్. బోస్ రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ (ఇరిగేషన్), సీఎం సలహాదారు, ఇతర అధికారులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 20న తెలంగాణ సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు లేఖ రాశారని తెలిపారు. అనంతరం కర్ణాటక ప్రభుత్వంతో నిరంతర సంప్రదింపులు జరుపుతూ జూరాలకు నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జూరాలతో పాటు భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలోని రైతులు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతుల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సాగునీటి శాఖ అధికారులతో రేపు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల నుంచి సాగు, తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు.

## ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ విస్తృత పర్యటన

ధర్మవరం,సెప్టెంబర్ 23:-- ధర్మవరం నియోజకవర్గంలో సెప్టెంబర్ 25, 26 తేదీల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులు, పర్యావరణ అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాలకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు తెలిపింది. సెప్టెంబర్ 25 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని అటల్ బిహారీ వాజ్‌పేయి సర్కిల్ వద్ద 72 నూతన 104 ఎంఎంయు వాహనాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయడం, అవసరమైన సమయంలో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో 104 మొబైల్ మెడికల్ యూనిట్లు కీలకంగా పనిచేయనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. భాగంగా నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నారు.

## ఉత్తరాంధ్ర సహా పలు జిల్లాలకు రెడ్ అలర్ట్, ఆకస్మిక వరదల హెచ్చరిక!

విశాఖపట్నం,సెప్టెంబర్23 వాయుగుండం ప్రభావంతో వణుకుతున్న ఆంధ్ర ప్రదేశ్ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. రానున్న కొద్ది గంటల్లో ఇది విశాఖపట్నం మరియు ఒడిశాలోని గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) స్పష్టం చేసింది. తీరం దాటే సమయంలో తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిలోమీటర్లు, గరిష్ఠంగా 70 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కుండపోత వర్షాలు -- ఆ జిల్లాల్లో అత్యవసర పరిస్థితి ఈ తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఇప్పటికే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 24 నుంచి 48 గంటల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు



జలమయమయ్యే అవకాశం ఉండటంతో పాటు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ (ఆకస్మిక వరదల) ముప్పు అత్యంత భారీ వర్ష సూచన దృష్ట్యా పలు జిల్లాలకు విపత్తు నిర్వహణ సంస్థ ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది ఉత్తరాంధ్ర ఓ మన్యం ప్రాంతాలు: శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలు.ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, పల్నాడు జిల్లాలు. వాగులు, వంకలు పొంగిపొర్లే అవకాశం ఉండటంతో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు. తీర ప్రాంతాల్లో అలర్ట్ యంత్రాంగం మార్గదర్శకాలు సముద్రం తీవ్రంగా అల్లకల్లోలంగా మారినందున మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ అయ్యాయి. తీరంలో ఉన్న బోట్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండేవారు, లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో ఉండవద్దని అధికారులు స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు. కలెక్టరేట్లలో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది

# వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి

తున్నాయని తెలిపారు . రైతులకు అ టువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం నిల్వ చేసుకునేందుకు సదుపాయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు.

తాడ్వాయి మండలంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మరో గోదాము నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో వ్యవసాయ విస్తీర్ణంతోపాటు పంట దిగుబడులు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉంటుందని తెలియజేశారు, ప్రస్తుతం నిర్మించిన గోదాము మండల రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తుందని తెలిపారు .

అక్టోబర్ నుంచి నిర్మాణ పనులకు అనుకూలమైన సమయం ప్రారంభమవుతున్నందున పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులనుఆదేశించారు. వచ్చే వర్షాకాలానికి ముందే గోదాము నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. గిడ్డంగులసంస్థ అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేసి ఆరు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

గిరిజన ఆవాసాలు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. ఇటీవల గిరిజన ఆవాసాల్లో సిమెంట్ కాంక్రీటు రహదారుల నిర్మాణానికి సుమారు 50 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గతంలో ఎస్సీ కాలనీలకు నిధులు కేటాయించామని, ప్రస్తుతం ఎస్టీ కాలనీల్లోనూ పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు,

విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గూడాల్లో ఇంటింటికీ వెలుగులు అందించేందుకు, తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వచ్చే పది రోజుల్లో ప్రారంభించి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. పర్యావరణానికి, అటవీ జంతువులకు ఇబ్బంది కలగకుండా గిరిజన ఆవాసాల్లో తాగునీరు, రాత్రిపూట వెలుతురు వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు .

మహిళా సంఘాలు ముందుకు వస్తే ఐదు నుంచి పది ఎకరాల విస్తీర్ణంలో సౌర విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు నెలకు రూ.5 లక్షల వరకు ఆదాయం లభించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.



ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల వారీగా 50 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ భూముల్లో పనులు, జల సంరక్షణ గుంతలు, ఇంకుడు గుంతలు, బోర్ల వద్ద నీటి పునరుద్ధరణ నిర్మాణాలు, ఇంటి ఆవరణ ప్రహరీలు వంటి ప్రజలకు ఉపయోగపడే పనులను ఎంపిక చేయాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేస్తే నిధులు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ సోమయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
గురువారం 24-9-2026

# ఫిల్మ్‌ఛాంబర్‌లో ఉద్రిక్తత.. జానీ మాస్టర్ భార్య పై దాడి

హైదరాబాద్, హైదరాబాద్ లోని ఫిలింనగర్ పరిధిలో గల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వేదికగా డ్యాన్సర్స్ అసోసియేషన్ వివాదం తారాస్థాయికి చేరి ఉద్రిక్తతలకు దారితీసింది. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ (ఖీఱణణూ)లో కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాల నేపథ్యంలో, తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుంటూ ప్రస్తుత అధ్యక్షురాలు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య (ఝఅఱ మీుర్వతీ ఔఱటవ) అయిన సుమలత (ూబమ్ఝుశ్రీఫ్ష్ఘు) పాలకవర్గాన్ని రద్దు చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 225 మంది సభ్యులు హాజరైన భేటీలో సుమలతకు కేవలం 11 మంది మద్దతు మాత్రమే లభించగా, రఘు మాస్టర్ వర్గానికి ఏకంగా 214 మంది మద్దతు ప్రకటించడంతో ఫెడరేషన్ ఈ రద్దు నిర్ణయాన్ని ప్రకటించి, వచ్చే నెల అక్టోబర్ 11న అసోసియేషన్‌కు నూతన ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది. అయితే ఈ ఎన్నికల ప్రకటన వచ్చిన కొద్ది గంటల్లోనే ఇరువర్గాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. అసోసియేషన్‌కు సంబంధించిన అధికారిక లావాదేవీలు, గత సమావేశాల వివరాలు నిక్షిప్తమై ఉండే కీలకమైన 'మినిట్స్ బుక్' (వీఱఅబ్వం దీశీశీఐ) ఎవరి ఆధీనంలో ఉండాలనే అంశంపై ఫిల్మ్‌ఛాంబర్ ప్రాంగణంలో ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం మొదలైంది. ఒకవైపు అధికారం కోల్పోయిన మాజీ కార్యవర్గం, మరోవైపు మెజారిటీ మద్దతు ఉన్న రఘు మాస్టర్ వర్గం పరస్పరం ఎదురుపడటంతో మాటా మాటా పెరిగి తోపులాటకు దారితీసింది. ఈ ఘర్షణ వాతావరణంలో జానీ మాస్టర్ భార్య సుమలతపై కొందరు తోటి డ్యాన్సర్లు భౌతిక దాడికి దిగడం కలకలం రేపింది. తోపులాట, కేకలతో ఫిల్మ్‌ఛాంబర్ ఆవరణ ఒక్కసారిగా రణరంగంగా మారిపోవడంతో తోటి సినీ కార్మికులు, పరిశ్రమ పెద్దలు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారు. కొత్త సినిమాలుఈ దాడి ఘటన అనంతరం సుమలతా దేవి నేరుగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రఘు మాస్టర్ తరఫున ఉన్న కొందరు లేడీ డ్యాన్సర్లు తనపై పథకం ప్రకారమే మూకుమ్మడిగా దాడి చేశారని, తనను తీవ్రంగా కొట్టి అసభ్య పదజాలంతో దూషించారని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా డ్యాన్సర్లే తనపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సుమలత ఫిర్యాదును స్వీకరించిన బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని



ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు.
మరోవైపు సుమలత చేసిన ఆరోపణలను రఘు మాస్టర్ వర్గ సభ్యులు తీవ్రంగా తోసిపుచ్చారు. తమపై కావాలనే నిరాధారమైన నిందలు మోపుతున్నారని వారు మండిపడ్డారు. డ్యాన్సర్స్ అసోసియేషన్‌లో అత్యధిక మెజారిటీ సభ్యులు తమవైపే ఉన్నారని, ఫెడరేషన్ స్వయంగా సుమలత కార్యవర్గాన్ని రద్దు చేయడంతో ఆ అక్కసును తట్టుకోలేకనే ఆమె ఇలాంటి తప్పుడు ఆరోపణలకు దిగుతోందని రఘు మాస్టర్ వర్గం స్పష్టం చేసింది. యూనియన్‌కు ఎంతో కీలకమైన మినిట్స్ బుక్‌ను సుమలత దౌర్జన్యంగా, అనధికారికంగా తన వెంట తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని, తాము యూనియన్ ఆస్తి అయిన ఆ రికార్డును మాత్రమే కాపాడేందుకు అడ్డుకున్నామని ఆ వర్గానికి చెందిన లేడీ డ్యాన్సర్లు వివరించారు. ఎవరూ ఆమెపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయలేదని స్పష్టం చేశారు.

# ఆకాశంలో నల్లటి మేఘాలు..

### క్షణాల్లో విధ్వంసం.. 'ఆర్నాభ్' తుఫాన్ ధాటికి భద్రాద్రి అతలాకుతలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో 'ఆర్నాభ్' తూఫాన్ భీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా ఆకాశం నల్లటి మేఘాలతో కమ్ముకుని, విపరీతమైన దుమ్ముతో వాతావరణం చీకటిమయంగా మారింది. అసలేం జరుగుతుందో తెలుసుకునే లోపే వీచిన బలమైన ఈదురు గాలులు తీవ్ర అలజడిని సృష్టించాయి. ఈ ఈదురు గాలుల దాటికి భారీ వృక్షాలు నేలకూలగా, ఇళ్లపై ఉన్న రేకులు గాలిలో ఎగిరిపడ్డాయి. గాలుల తీవ్రతకు స్థానికులు కూడా కొంతదూరం నెట్టివేయబడ్డారంటే తుఫాన్ విధ్వంసం ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తమ జీవితంలో ఎన్నడూ చూడని భయానక దృశ్యాలను చూశామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ప్రమాదం నుంచి స్థానికులు చిన్న చిన్న గాయాలతో సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

# ముంగిటకే మీసేవ

## సర్కారు సేవల్లో సరికొత్త విప్లవం



సర్కారీ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే రోజులకు కాలం చెల్లింది! నిరీక్షణలకు తెరదించుతూ, పౌర సేవలే ప్రజల గడప తొక్కేలా తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక అడుగు వేసింది. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లాంఛనంగా ప్రారంభించిన ఈ నూతన విధానం వెనుక ఉన్న విశేషాలేంటి? ఒక్క ఫోన్ కాల్‌తో ప్రభుత్వ ధ్రువపత్రాలు మన చేతికి ఎలా అందుతాయి?
హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండపంలో 'ఇంటి ముంగిటకే మీ సేవ' పోర్టల్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు.
సేవలు పొందే విధానం:
స్లాట్ బుకింగ్: పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి లేదా అధికారిక మీసేవ పోర్టల్ ద్వారా తమకు అనుకూలమైన సమయానికి స్లాట్ నమోదు చేసుకోవాలి. గడప వద్దకే ఎగ్జిక్యూటివ్: బుక్ చేసిన సమయానికి శిక్షణ పొందిన మీసేవ ప్రతినిధి ఆధునిక పరికరాలతో దరఖాస్తుదారు ఇంటి వద్దకే వచ్చి సేవా ప్రక్రియను పూర్తి చేస్తారు. అందుబాటులో ఉండే సేవలు: జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, కుల, ఆదాయ, నివాస సర్టిఫికెట్లు, ఈసీకాపీలతో పాటు ఐజీఆర్ఎస్ పోలీసు శాఖకు సంబంధించిన ముఖ్యమైన పౌర సేవలను నేరుగా ఇంటి నుంచే పొందవచ్చు. తొలి దశలో భాగంగా రాజధాని కోర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని ప్రారంభించారు. ఇందుకోసం 70 మందికి పైగా ఏజెంట్లు, వీఎల్ఈలకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఫలితాల ఆధారంగా త్వరలోనే ఈ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. మధ్యవర్తుల బెడద లేకుండా, పారదర్శక పాలనకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

# సాయికృష్ణ లాకప్ డెత్ కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం



ఢిల్లీ, సెప్టెంబర్ 23: విజయవాడలో కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ హైకోర్టులో ఈ కేసు విచారణలపై స్టే విధించాలన్న అంశాన్ని గురువారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అలాగే ఏపీ హైకోర్టులో సాయికృష్ణ కేసును సుప్రీంకోర్టుకు బదిలీ చేయాలన్న ఆదేశాలను కూడా గురువారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. బుధవారం ఈ కేసును సుప్రీంకోర్టులో జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం పైవిధంగా స్పందించింది. సాయికృష్ణ కేసుకు సంబంధించి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, విచారణ పూర్తయి తీర్పు దశలో ఉన్న కేసు వివరాలు గురువారం ఉదయం 10.30 గంటలకు తమ ముందు ఉంచాలని పిటిషనర్లతోపాటు ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది.

# మందు బాబులకు షాకింగ్ న్యూస్..

## ఎల్లుండి వైన్ షాపులు, బార్లు బంద్



తెలంగాణ వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఎల్లుండి (శుక్రవారం) జరగనున్న ప్రధాన గణేశ్ మహా నిమజ్జనం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఖైరతాబాద్ తో సహా ఇతర గణనాథుల మహా నిమజ్జనం, భారీ శోభాయాత్రల వల్ల నగరంలో ఏర్పడే రద్దీని దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 25న తెలంగాణ హైకోర్టుతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు, మేడ్చల్–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబార్డినేట్ కోర్టులన్నింటికీ సెలవు ప్రకటిస్తూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెలవుకు బదులుగా డిసెంబర్ 5వ తేదీ శనివారాన్ని వర్కింగ్ డేగా ప్రకటించారు. మరోవైపు, ప్రశాంత వాతావరణంలో వేడుకలు పూర్తి కావడానికి వీలుగా మద్యం విక్రయాలపై ఆంక్షలు విధించారు.
హైదరాబాద్ లో సెప్టెంబర్ 25న ఉదయం 6 గంటల నుంచి సెప్టెంబర్ 26 ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైన్ షాపులు, కల్లు కాంపౌండ్లు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. అయితే స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులలోని బార్లకు మాత్రం ఈ ఆంక్షల నుంచి మినహాయింపునివ్వడం మందు బాబులకు కాస్త ఊరటనిచ్చే అంశంగా చెప్పవచ్చు.

# మొదటి విడతగా 24 వేల మంది పేదలకు పట్టాల పంపిణీ: ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, సెప్టెంబర్ 23: ఎవరైతే పేదవారు ఉన్నారో వారికి 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా పట్టాలు మంజూరు చేస్తున్నామని విజయవాడ ఎంపీ, టీడీపీ నేత కేశినేని చిన్ని తెలిపారు. 24,042 మంది పేదవారిని గుర్తించామ న్నారు. సెప్టెంబర్ 30వ తేదీన సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగే కార్యక్ర మంలో ఈ పట్టాలను పేదలకు అందిస్తామని పేర్కొన్నారు.
విజయవాడ వాసులకు దసరా, దీపావళి పండగ ముందే వస్తుందని అన్నారు. బుధవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. లక్ష కోట్ల రూపాయల స్థలాన్ని పేదలకు పట్టాల రూపంలో అందిస్తున్నామని చెప్పారు.
మొదటి విడతగా 24 వేల మందికి పట్టాలు ఇవ్వడం శుభపరిణామమని అన్నారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులు అందరిని పిలుస్తామని తెలిపారు. ఇంకా కొందరు లబ్ధిదారులు ఉన్నారని.. వారికి సెకండ్ ఫేజ్‌లో పట్టాలు అందిస్తామని ప్రకటించారు. 24 వేల కుటుంబాలకు లక్ష కోట్ల రూపాయిల అస్తి పట్టాల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.

**సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే గద్దె**

పేదలకు పట్టాభిషేకం అనేది మంచి కార్యక్రమమని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అభివర్ణించారు. ఎన్నో ఏళ్లుగా ప్రజాప్రతినిధులుగా తాము కంటున్న కల ఇదని తెలిపారు. దీనిపై జిల్లా సమావేశాల్లో చర్చించామని చెప్పారు. అధికారులంతా కృషి చేసి పట్టాలు ఇవ్వడంలో సహకరించారని పేర్కొన్నారు. జాటిలమైన సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విజయనగరం జిల్లాలో వైసీపీకి మరో భారీ షాక్

విజయనగరం, సెప్టెంబర్ 23: జిల్లాలో వైసీపీకి వరుసగా భారీ షాక్‌లు తగులుతున్నాయి. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన మజ్జి శ్రీనివాసరావు అలియాస్ చిన్న శ్రీను టీడీపీలో చేరారు. విజయనగరం జిల్లాలో ఆయన అనుచరులుగా ముద్రపడిన పలువురు జడ్పీటీసీలు బుధవారం వైసీపీకి రాజీనామా చేశారు. తాజాగా చీపురపల్లి వలిరెడ్డి శిరీష, గజపతినగరం గార తవుడు, గంట్యాడ వర్రి నరసింహమూర్తి, విజయనగరం కెల్ల శ్రీనివాసరావు, కొత్తవలస నెక్కల శ్రీదేవి వైసీపీకి రాజీనామా చేశారు. అనంతరం వీరంతా టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. త్వరలో వైసీపీలో మరింత కుదుపు ఎదుర్కొంటుందని వారంతా ప్రకటించారు.
అయితే జిల్లాలో వైసీపీకి చెందిన శ్రేణులు భారీగా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వారంతా త్వరలో టీడీపీలో చేరతారనే చర్చ సాగుతోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వైసీపీకీ భారీ షాక్ ఇచ్చేందుకు శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సమీప బంధువు మజ్జి శ్రీనివాసరావు. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నారు. ఇటీవల వైసీపీకీ ఆయన రాజీనామా చేశారు. అనంతరం రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో మజ్జి శ్రీనివాసరావుతోపాటు ఆయన కుమార్తె టీడీపీలో చేరారు. వారిని సీఎం చంద్రబాబు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించిన సంగతి తెలిసిందే. మజ్జి శ్రీనివాసరావు వైసీపీని వీడడంతో.. జిల్లాలో వైసీపీ బలం పూర్తిగా తగ్గిపోయిందనే ఓ వాదన నడుస్తోంది.

# సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఉద్రిక్తత..

### భూముల రీ- సర్వేను అడ్డుకున్న గ్రామస్థులు



సిద్దిపేట, సెప్టెంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూముల రీసర్వే'ను జిల్లాలోని మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లిలో నిర్వహించగా.. వెంకటాపూర్ గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామానికి సంబంధించిన 113 ఎకరాల భూమిని ఎర్రవల్లి గ్రామ రికార్డుల్లో నమోదు చేశారని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఎర్రవల్లిలో రెవెన్యూ అధికారులు చేస్తున్న ఎంజాయ్‌మెంట్ సర్వేను అడ్డుకున్నారు. అనంతరం మర్కూక్ తహశీల్దార్ సరితను కలిసి వినతి పత్రం సమర్పించారు. సర్వే నంబర్ 325లోని తమ గ్రామానికి సంబంధించిన 113 ఎకరాల భూమిని ముందుగా క్షేత్రస్థాయిలో సర్వే చేసి.. హద్దులను నిర్ధరించిన తరువాతే.. వేరే భూమిని సర్వే చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై గ్రామస్థులంతా.. నిన్న(మంగళవారం)జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేయగా.. ఈ రోజు(బుధవారం) కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్లను కలిసి తమ గ్రామానికి సంబంధించిన భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు.

## పసరలో వినాయక లడ్డుకూపన్లలాటరీ ద్వారా దక్కించుకున్న విజేతలు.



గోవిందరావుపేట, సెప్టెంబర్ 23మండల పరిధి పసర రామాలయం కళ్యాణ మండపంలో వినాయక చవితి పండగపర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయకుని చేతిలో మూడులడ్డూలను ఏర్పాటుచేసి వినాయక నవరాత్రులముగింపు సందర్భంగా లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగింది,46 కేజీలలడ్డు501 రూపాయల లక్కీ లాటరీ ద్వారా కనకదుర్గ వైన్స్ కార్తీక్ రెడ్డికి దక్కగా, 201 రూపాయలకి లాటరీ ద్వారా8 కిలోల లడ్డు కడారి స్వాన్విక దక్కించుకో గా,101 రూపాయలకి లాటరీ ద్వారా 5 కిలోల లడ్డును మువ్వ ప్రభావతి దక్కించుకోవడం జరిగింది,

## గోవిందరావుపేటలో ఘనంగా గణపతి నవరాత్రుల నిమజ్జనం.



గోవిందరావుపేట మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. మండల కేంద్రంతో పాటు పసర,మచ్చాపూర్, మొట్ల గూడెం, చల్వాయి, దుంపిల్ల గూడెం, బుస్సాపూర్, రంగాపూర్, మండల పరిధి గ్రామాల్లో ఏర్పాటు చేసిన 40కి పైగా గణేష్ మండపాల విగ్రహాల నిమజ్జనం ఈరోజు నుండి ప్రారంభమైంది.ములుగు జిల్లా ఎస్పీ కె. సుధీర్ రామ్ నాథ్ ఆదేశాల మేరకు గోవిందరావుపేటలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావం ణంలో సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.
లిప్రధాన నిమజ్జన ప్రాంతాలు. గోవిందరావుపేటలోని గౌరారం చెరువు, జంపన్న వాగు దగ్గర, పస్రా చెరువు వద్ద నిమజ్జనానికి పోలీసులు అనుమతి ఇచ్చారు.

పోలీసుల సూచనలు.
- చెరువులు, వాగుల వద్ద ఈత రాని వారు నీటిలోకి దిగవద్దు
- చిన్న పిల్లలను తీసుకొచ్చే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ఊరేగింపులో డీజే సౌండ్ నిబంధనలు పాటించాలి, బాణాసంచా కాల్చరాదని
- విద్యుత్ హైటెన్షన్ తీగల వద్ద అప్రమత్తంగా ఉండాలి, విగ్రహాలు తగలకుండా చూడాలని.
- వాహనాలను నిర్దేశించిన మార్గాల్లోనే నడపాలని

గోవిందరావుపేట ఎస్సై ఎస్ కె తాజొద్దీన్ఆధ్వర్యంలో ప్రతి నిమజ్జన ప్రాంతంలో ఇద్దరు కానిస్టేబుళ్లు, హోంగార్డులు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. నిమజ్జనం రోజు సాయంత్రం వరకు ట్రాఫిక్ మళ్లింపులు జరుగుతుందన్నారు. భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో ఆనందోత్సాహాల మధ్య గంగమ్మ ఒడికి బప్పాను సాగనంపుతున్నారు.

## బహుజన కాలనీలో అన్నదాన కార్యక్రమానికి గడుగు గంగాధర్, డాక్టర్ కవిత రెడ్డి..



నిజామాబాద్ నారద సెప్టెంబర్ 23 : నాగారం బహుజన కాలనీలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో,గణపతి పూజా మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వ్యవసాయ రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్,ఐఐహెచ్ఎఫ్ డబ్ల్యూ గవర్నింగ్ కౌన్సిల్ చైర్పర్సన్ డాక్టర్ కవిత రెడ్డి హాజరయ్యారు. కాలనీ వాసులతో కలిసి కొంత సమయం గడిపి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాలనీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఇళ్లను శాశ్వత గృహాలుగా మార్చి, నాగారం బహుజన కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ విషయంపై మంత్రి కూడా ఇటీవల హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.
కాలనీ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని,వైద్యురాలిగా తన వంతు సహాయం అందిస్తానని డాక్టర్ కవిత రెడ్డి తెలిపారు.గణపతి పూజ, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో,బహుజన కాలనీ అధ్యక్షులు మారుతి, ట్రాన్స్ జెండర్స్ నాయకులు గంగా,జరినా, రక్ష, మహబూబ్,దశరథ్,సాహెబ్ రావు,రమ తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట్‌లో ఘనంగా మహాగణేశునికి పూజలు

**- భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు -- ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్.**



అభ్యుదయం - కూకట్‌పల్లి (సెప్టెంబర్ 23): మూసాపేట్ డివిజన్‌లోని నవ యువక అసోసియేషన్స్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ గణేశుని విగ్రహానికి బుధవారం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. విఘ్నాలను తొలగించే గణనాథుడి ఆశీస్సులతో కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత భక్తి, సేవా కార్యక్రమాలతో ముందుకు రావడం అభినందనీయమని బండి రమేష్ అన్నారు. మూసాపేట్‌లో ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవ యువక అసోసియేషన్స్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు సామాజిక ఐక్యతను చాటిచెప్పే విధంగా వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు యువతలో ఐక్యతకు దోహదపడుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నవ యువక అసోసియేషన్స్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం



అభ్యుదయం - కూకట్‌పల్లి (సెప్టెంబర్ 23): ఐడీఎల్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగుతున్నాయి. భక్తులు గణనాథుడి విగ్రహాలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. షణ్ముకి అనే చిన్నారి తన తాతయ్య శంకర్‌గౌడ్‌తో కలిసి గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని సందడి చేసింది. చిన్నారులు, పెద్దలు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

# 600 టోకెన్లలో అదృష్టం వరించిన వేళ!

**● లక్కీ డ్రాలో మూడో బహుమతి గెలుచుకున్న బల్ల ధన్విన్**

**● మొదటి నంబర్ టోకెన్‌కే పట్టుచీర బహుమతి.. ఆనందంలో బల్ల మహేందర్, సరిత దంపతులు**



భూపాలపల్లి, సెప్టెంబర్ 23
అదృష్టం ఎప్పుడు, ఎవరిని, ఏ రూపంలో వరిస్తుందో చెప్పలేం. బహుమతి చిన్నదా, పెద్దదా అన్నది ముఖ్యం కాదు. వందలాది మందిలో అదృష్టం మనల్ని వరించినప్పుడు కలిగే ఆనందమే ప్రత్యేకం. అలాంటి అరుదైన ఆనంద క్షణాలు భూపాలపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది బల్ల మహేందర్ కుటుంబంలో చోటుచేసుకున్నాయి.

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వెంగల్‌రావు వెంచర్‌లోని వినాయక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడి సన్నిధిలో నిర్వహించిన లక్కీ డ్రాలో బల్ల మహేందర్ కుమారుడు బల్ల ధన్విన్ అదృష్టం వరించింది.

సుమారు 600 టోకెన్లతో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో సీరియల్ నంబర్ 1 టోకెన్ కలిగిన బల్ల ధన్విన్ మూడో బహుమతిగా పట్టుచీరను గెలుచుకున్నారు. వందలాది టోకెన్ల మధ్య తమ కుమారుడి టోకెన్ ఎంపిక కావడంతో బల్ల మహేందర్, సరిత దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.

**బహుమతి విలువ కంటే అదృష్టమే గొప్పది!**

ఈ సందర్భంగా బల్ల మహేందర్, సరిత దంపతులు మాట్లాడుతూ బహుమతి విలువ కంటే దానిని గెలుచుకున్న ఆనందమే ముఖ్యమని పేర్కొన్నారు. 600 టోకెన్లలో తమ కుమారుడి టోకెన్ ఎంపిక కావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అదీ మొదటి నంబర్ టోకెన్‌కు బహుమతి రావడం మరింత ప్రత్యేకంగా నిలిచిందని ఆనందం వ్యక్తం చేశారు.

వినాయకుడి ఆశీస్సులతో తమ కుటుంబానికి ఈ ఆనందకరమైన జ్ఞాపకం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించిన వినాయక కాలనీ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**వినాయకుడి సన్నిధిలో మధుర జ్ఞాపకం**

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు కుటుంబ సభ్యులు, కాలనీవాసుల మధ్య అనుబంధాలను పెంపొందించే వేదికలుగా నిలుస్తున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లక్కీ డ్రా బల్ల మహేందర్ కుటుంబానికి ప్రత్యేకమైన జ్ఞాపకాన్ని మిగిల్చింది.

600 టోకెన్లలో మొదటి నంబర్ టోకెన్‌కు మూడో బహుమతి దక్కడం ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పట్టుచీర గెలుచుకున్న ఆనందంతో బల్ల మహేందర్, సరిత దంపతుల కుటుంబంలో పండుగ సందడి మరింత పెరిగింది.

# వినాయక విగ్రహ దాత, గ్రామ సర్పంచ్‌కు ఘన సన్మానం

**ధర్మవాహిని ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం**

**భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలిన గణనాథుడు**



భూపాలపల్లి, సెప్టెంబర్ 23
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని బుధవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్మవాహిని ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని అందించిన దాత బోజ వాసుదేవ రెడ్డి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డిలను ధర్మవాహిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అభినందనీయం గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన విగ్రహ దాతతో పాటు గ్రామ సర్పంచ్‌ను సత్కరించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొం దించేందుకు దోహదపడతాయని కార్యక్రవ ంలో పాల్గొన్న భక్తులు అభిప్రాయపడ్డారు. అనంతరం భక్తులు, గ్రామస్థుల సమక్షంలో గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ధర్మవాహిని నిర్వాహకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీటు బెల్టు పెట్టుకున్న గణనాథుడు!





**నిమజ్జనానికి కారులో సురక్షిత ప్రయాణం**

**పరకాలలో వినూత్నంగా ఆలోచించిన దంపతులు**

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన బుజ్జి గణనాథుడు**

పరకాల, సెప్టెంబర్ 23
సాధారణంగా వాహనాల్లో ప్రయాణించేటప్పుడు మనుషులు సీటు బెల్టు ధరించడం చూస్తుంటాం. కానీ వినాయకుడి ప్రతిమకు సీటు బెల్టు పెట్టి నిమజ్జనానికి తరలించడం అందరి దృష్టిని ఆకర్షించింది. హనుమకొండ జిల్లా పరకాలలో చోటుచేసుకున్న ఈ వినూత్న ఘటన సోషల్ మీడియాలో ఆసక్తికరంగా మారింది. పరకాలకు చెందిన బండారి గిరిప్రసాద్, అనూష దంపతులు వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తమ నివాసంలో గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో వినాయకుడి ప్రతిమను నిమజ్జనానికి తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకున్నారు.

**గణనాథుడికీ సీటు బెల్టు!**

నిమజ్జనానికి బయలుదేరే సమయంలో వినాయకుడి ప్రతిమను కారులో కూర్చోబెట్టి సీటు బెల్టుతో భద్రపరిచారు. ప్రయాణంలో ప్రతిమ కదలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనానికి తరలించారు. కారులో సీటు బెల్టుతో ఉన్న బుజ్జి గణనాథుడి దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**భక్తితో పాటు రోడ్డు భద్రత సందేశం**

వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు ధరించడం ఎంత ముఖ్యమో గుర్తుచేసేలా ఈ వినూత్న దృశ్యం కనిపించింది. భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించడమే కాకుండా నిమజ్జనానికి తరలించే సమయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్న గిరిప్రసాద్, అనూష దంపతుల ఆలోచన ఆసక్తిని రేకెత్తించింది.

**సోషల్ మీడియాలో వైరల్**

కారులో సీటు బెల్టు ధరించిన గణనాథుడి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా పరకాలలో కనిపించిన ఈ వినూత్న దృశ్యం భక్తితో పాటు సురక్షిత ప్రయాణం ప్రాధాన్యతను గుర్తుచేస్తోంది.

# వెల్ డన్ యాదగిరి ..!

**జర్నలిస్టుల రక్తదాన శిబిరం గ్రేట్**

**అభినందించిన జిల్లా కలెక్టర్**

**శాలువాతో సత్కారం**

**ప్రశంసా పత్రం అందజేత**



సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 23
వెల్ డన్ యాదగిరి.. గుడ్ జాబ్ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. నేనే మీకు శాలువా కప్పాలి అంటూ శాలువాతో సత్కరించారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన ప్రశంసా పత్రాన్ని యాదగిరి కి అందజేశారు.

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ంఖఔజీ- ×జీఖ) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదిన పురస్కరించుకొని మంగళవారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొనాల్సి ఉన్నది. అత్యవసర పనుల వల్ల ఆయన పాల్గొనలేకపోయారు. దీంతో బుధవారం నాడు జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిశారు. నోట పుస్తకాలను అందించారు. రక్తదాన శిబిరం ద్వారా సమాజానికి సేవా నిరతి ని చాటి చెప్పడం గ్రేట్

అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి మెసేజ్ వెళుతుందని అన్నారు. పుట్టినరోజునాడు కేక్ కటింగ్ తో వేడుకలు జరపకుండా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిత్యం సమాజంలోని వార్తలను వెలికి తీస్తున్న జర్నలిస్టుల ద్వారా ఇలాంటి కార్యక్రమాలు జరగడం మరింత శు భ సూచకమని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు తమ వంతుగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ంఖఔజీ ×జీఖ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ తమ యూనియన్ మొదటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులను సాధించడానికి అనేక పోరాటాలు చేశామని వివరించారు. మన్మందు కూడా తమవంతుగా సామాజిక సేవలో పాల్గొంటామని ఈ సందర్భంగా యాదగిరి పేర్కొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ( డిపిఆర్ఓ) విజయలక్ష్మి కూడా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరిని అభినందించారు. రక్తదానం ద్వారా ప్రమాదంలో ఉన్న వారికి మేలు కలుగుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదన్నారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్, చిన్నా మధ్యతరగతి పత్రికల సంఘం ఉపాధ్యక్షుడు నజీర్,

కోశాధికారి లక్ష్మణ్, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, ఆంధ్రజ్యోతి శ్రీకాంత్, టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్ఫాన్, విజయ రాజు, మహేష్ ,శ్రీకాంత్, సాక్ష్యం శ్రీనివాస్, నవీన్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా సూపరింటెండెంట్‌కు సన్మానం




వరంగల్, సెప్టెంబర్ 23
జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి.ఎస్.కె. ధర్మారాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. జి.ఎస్.కె. ధర్మారాజు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానానికి సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. సంప్రదాయ వైద్య విధానాలను ఆధునిక శాస్త్రీయ ఆధారాలతో అనుసంధానం చేస్తూ మరిన్ని పరిశోధనలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుర్వేద వైద్యంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు, సమగ్ర ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన కోరారు. సంప్రదాయ వైద్య పరిజ్ఞానాన్ని శాస్త్రీయ పరిశోధనలతో మరింత బలోపేతం చేయడం ద్వారా ఆయుర్వేద వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీకేఎం ఆసుపత్రి జన ఔషధి కేంద్రం మెడికల్ షాప్ యజమాని, దళిత రత్న పోలేపాక యాదగిరి ప్రసాద్, డాక్టర్ రవి పాలీ క్లినిక్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి జె.ఐ. ప్రభాకర్, వెటర్నరీ డాక్టర్, దళిత రత్న జి. కుమారస్వామి, గాలి సదానందం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టీ. ఈశ్వర్‌తో పాటు ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానిస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదు

- భారత రాజ్యాంగాన్ని మనువాద శక్తుల చెర నుంచి పరిరక్షించాలి
- రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



ఆత్మకూరు, సెప్టెంబర్ 23
భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యవాదులు, దళిత--బహుజన శక్తులు అప్రమత్తంగా ఉండాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడటం, ఆయన రచించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు పాల్పడటం వంటి ప్రయత్నాలను తిప్పికొట్టాలని కోరారు.

బుధవారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో డిబిఎఫ్ గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్, మాదాసి సురేష్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసిస్తున్న నేపథ్యంలో, అంబేద్కర్‌ను కించపరిచేలా కొందరు మాట్లాడటం బాధాకరమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు.

అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని అన్నారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా, సామాజిక సమానత్వానికి విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటిస్తామని తెలిపారు. అంబేద్కర్‌ను అవమానించడం, రాజ్యాంగాన్ని కించపరచడం వంటి చర్యలు సామాజిక ఆగ్రహానికి దారితీస్తాయని హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్, ఉపాధ్యక్షుడు చుంచు నరేష్, గ్రామ అధ్యక్షుడు మాదాసి నవీన్‌తో పాటు రాజు, సుశీల, రాధ, లక్ష్మి, కొమురయ్య, రాజయ్య, శ్రీకాంత్, కుమారస్వామి, స్వామి, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి కోతలు లేని కరెంటు అందించాలని నిరసన



తుంగతుర్తి, సెప్టెంబర్ 23 :
రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు కోతలు లేని నాణ్యమైన కరెంటును అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ తుంగతుర్తి శ్రేణులు బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గొట్టిపర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బర్ల సోమన్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులు వ్యవసాయం చేయాలంటే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూరియా, కరెంటు, కాల్వల ద్వారా సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులు పంటలు ఎండిపోకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేష్, తాళ్లపల్లి యాకయ్య, చింతకుంట్ల సురేష్, శ్రీనివాస్, ఏకయ్య, కృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే.. ప్రతిపక్షాల డిమాండ్



కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కేంద్రంలోని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ సహా అనేక పార్టీలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. సర్ ప్రక్రియ కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలపై ఎన్నికల కమిషన్ సభ్యుల మధ్యే విబేధాలు వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా సర్ ప్రక్రియ విషయంలో ఇద్దరు కమిషనర్లు 14సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వెల్లడైంది.తమకు తెలియకుండానే జ్ఞానేష్ కుమార్ కొన్ని నిర్ణయాలను అమలు చేసినట్లు మిగతా ఇద్దరు సభ్యులు వ్యతిరేకించారు. ఈ విషయం బయటపడటంతో ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జ్ఞానేష్ కుమార్ మద్దతుతో కేంద్ర ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడిందని విమర్శిస్తున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ తదితర నేతలు కేంద్రంపై మండిపడుతున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను పదవిలోంచి తొలగించాలని, బీజేపీకి ఎన్నికల్లో అనుకూలంగా వ్యవహరించి దేశ ద్రోహానికి పాల్పడ్డ ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
అవసరమైతే ఆయనపై పార్లమెంట్‌లో అభిశంసన తీర్మానం ప్రవేశపెడతామని హెచ్చరించారు. అయితే, ప్రతిపక్షాల ఆరోపణల్ని బీజేపీ ఖండిస్తోంది. వోట్ చోరీ జరిగితే.. అనేక చోట్ల ప్రతిపక్షాలు ఎలా గెలుస్తున్నాయని ప్రశ్నించారు. ఇందుకు అనేక ఉదాహరణల్ని వివరిస్తున్నారు. ప్రతిపక్షాలకు చేతనైతే సీఈసీ జ్ఞానేష్ కుమార్‌పై పార్లమెంట్‌లో అభిసంశన తీర్మానం ప్రవేశపెట్టాలని బీజేపీ సవాల్ చేసింది.

### ఈ నెల 25న నిమజ్జనం..
### ఐదు జిల్లాలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం



హైదరాబాద్ : వినాయక నిమజ్జనం సందర్భంగా ఈనెల 25న తెలంగాణ ప్రభుత్వం సెలవు దినాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రకటించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ప్రపంచ పటాలు పరిశీలించండిశుక్రవారం వినాయన నిమజ్జనం పురస్కరించుకుని హైదరాబాద్--సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి, మేడ్చల్,మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం సాధారణ సెలవు ప్రకటించింది.
?ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14న పనిదినంగా పరిగణించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఈ రాత్రికి తీరం దాటనున్న తీవ్ర వాయుగుండం.. రాష్ట్రంలో 8 జిల్లాలకు రెడ్ అలర్ట్..!

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఇవాళ (బుధవారం) రాత్రికి ఉత్తర ఆంధ్రప్రదేశ్-దక్షిణ ఒడిశా తీరంలో విశాఖపట్నం-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడతాయని భారత వాతావరణ కేంద్రం తెలిపింది.వాయుగుండం ప్రభావంతో బుధవారం తెలంగాణలోని 8 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కొన్నిచోట్ల 20 సెంటీమీటర్లకు పైగా అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అలాగే కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్ సహా పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గురువారం కూడా పలు జిల్లాల్లో రెడ్, ఆరెంజ్



అలర్ట్‌లు కొనసాగుతాయని స్పష్టంచేసింది.
మరోవైపు రాజధాని హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల జిల్లాల్లో సెప్టెంబర్ 26 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, కూకట్‌పల్లి, ముషీరాబాద్ వంటి ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అనవసర ప్రయాణాలు చేయవద్దని, లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

# ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు..
## మూడు రోజుల సమ్మె నేపథ్యంలో నిర్ణయం

వచ్చే ఆదివారం, సెప్టెంబర్ 27న దేశంలోని బ్యాంకులు పనిచేయనున్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, గ్రామీణ ప్రాంతాల్లోని బ్యాంకులు ఆదివారం కూడా పని చేస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబర్ 28-30 వరకు మూడు రోజులపాటు బ్యాంకు సిబ్బంది సమ్మె చేయబోతున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ప్రకటించిన సంగతి తెలిసిందే.వరుసగా మూడు రోజులపాటు బ్యాంకులు పని చేయకపోవడం వల్ల వినియోగదారులకు ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల ఆదివారం సెలవు రోజైనప్పటికీ బ్యాంకులు పనిచేసేలా నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ప్రజల బ్యాంకింగ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. బ్యాంకులు, ఏటీఎంలు సెప్టెంబర్ 27 వరకు పూర్తిస్థాయిలో పని చేయాలని ఇటీవల ఆర్బీఐ ఆదేశించింది. ఈ నెల 26 నాలుగో శనివారం బ్యాంకులు పని చేయవు. అలాగే, 27వ తేదీ ఆదివారం సెలవు. ఆ తర్వాత 28, 29, 30.. ఇలా మూడు రోజులు సమ్మె.
దీంతో వరుసగా ఐదు రోజులు సెలవులు రావడం



వల్ల వినియోగదారులు ఇబ్బంది పడతారు. అందుకే..సెప్టెంబర్ 27, ఆదివారం బ్యాంకులు పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి ఆర్బీఐ కూడా ఆమోదం తెలిపింది. దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మాత్రమే ఆదివారం పని చేస్తాయి. సమ్మె వల్ల కలిగే ఇబ్బందుల గురించి వివిధ బ్యాంకులు ముందుగానే వినియోగదారులకు సమాచారం అందిస్తున్నాయి. వినియోగదారులు కూడా ఈ సమ్మెకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

# కిరణ్ కుమార్ రెడ్డి చెప్పినట్టు కరెంట్ లేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి : కేటీఆర్

। మేం ముందే చెప్పాం.. కాంగ్రెస్ ఎక్కడ ఉంటుందో అక్కడ ఉంటే కరెంట్ ఉండదు.. కాంగ్రెస్ కావాలా..కరెంట్ కావాలా..? అని మేం 2023 ఎన్నికల్లో మేం స్పష్టంగా చెప్పాం. ఇవాళ అదే జరుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. .. మేం చెప్పిందే యధాతథంగా జరుగుతుంది. కాంగ్రెస్ ఉంటే కరెంట్ ఉండదని చెప్పినమో కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది. కరెంట్ కోతలతో ఇవాళ ఈ ప్రాంతం ఆ ప్రాంతం కాదు..రాష్ట్రం మొత్తం అల్లాడిపోతా ఉంది. దీనిక్కారణమేందో నేను చెప్పే ప్రయత్నం చేస్తాను. కానీ ఒక్కసారి మీకు ముందుగా రాష్ట్రంలోని పరిస్థితి కూడా చెప్పాలి
రాష్ట్రంలోని వివిధ పేపర్లు వాటిలో వచ్చిన రైటప్స్ మీరు చూసినట్లైతే.. ఇది ఆంధ్రజ్యోతి పత్రిక.. "పొద్దున రాత్రి కరెంట్ కోతలు రాష్ట్రమంతటా.. త్రీ ఫేజ్ 2 గంటలు, టూ ఫేజ్ గంటన్నర నిలిపివేత.. రైతులు, సామాన్య ప్రజలు ఇబ్బంది..' మన ఆంధ్రప్రభ.. 'భయపెడుతున్న విద్యుత్ సంక్షోభం, అన్ని రంగాల్లో ఇప్పటికే కోతల మోతా, వ్యవసాయం పైన సౌర్య విద్యుత్ అండ పగటికే' ఈ టైప్‌లో వాళ్లు రాశారన్నారు. ఆ తర్వాత ఈనాడు 'వరి




రైతుకు కరెంట్ కోత' అంటూ వ్యవసాయ రంగంలో ఎంత కరెంట్ సంక్షోభం ఉందో చాలా వివరంగా ఈనాడు పత్రికలో ఫొటోలతో సహా వాళ్లు రాశారన్నారు కేటీఆర్.
సోషల్ మీడియాలో 1980'ం ట్రెండ్ నడుస్తుంది.. తెలంగాణలో 1980'ం రోజుల్లో కరెంట్ కోతలతో రైతులు అవస్థలు పడినట్లు ఇప్పుడు అవస్థలు పడుతున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు.
తెలంగాణలో ప్రతి చోట కరెంట్ కోతలు ఉన్నాయని రోజూ పత్రికల్లో వస్తున్నాయి. వీటి మీద సబ్‌స్టేషన్‌ల దగ్గరికి వెళ్లి చెక్ చేస్తే 6 గంటలకు మించి కరెంట్ ఇవ్వడం లేదన్నారు కేటీఆర్.
గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని అన్నాడు. కానీ తెలంగాణ తెచ్చి 24 గంటలు కరెంట్ ఇచ్చి చూపించాం.. మళ్లీ ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి చెప్పినట్లు రేవంత్ రెడ్డి కరెంట్ లేకుండా చేస్తున్నాడన్నారు.

# చుండ్రు అసలు ఎందుకు వస్తుంది..

## ఈ ఒక్క పదార్థంతో సమస్యకు చెక్ పెట్టవచ్చు..



చుండ్రు చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ తల చర్మ సమస్య. తలలో దురద, తెల్లని పొరలు రాలిపోవడం, జుట్టు నిర్జీవంగా కనిపించడం వంటి లక్షణాలు దీనివల్ల కనిపిస్తాయి. చుండ్రుకు ప్రధాన కారణాల్లో ఒకటి మలాసెజియా అనే ఫంగస్ అధికంగా పెరగడం. ఈ సమస్యను తగ్గించడంలో నిమ్మకాయను సహజసిద్ధమైన గృహచికిత్సగా చాలాకాలంగా ఉపయోగిస్తున్నారు. నిమ్మలో ఉండే సిట్రిక్ యాసిడ్, యాంటీ మైక్రోబియల్ గుణాలు తల చర్మాన్ని శుభ్రపరచడంతోపాటు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. నిమ్మరసంతోపాటు ఉసిరికాయ రసం కలిపి ఉపయోగించడం చుండ్రు తగ్గించడంలో ఉపయోగకరంగా ఉంటుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసానికి రెండు టేబుల్ స్పూన్ల ఉసిరికాయ రసం కలిపి కాటన్ సహాయంతో తల చర్మానికి పట్టించాలి. సుమారు 30 నిమిషాల తర్వాత నీటితో శుభ్రంగా కడిగేయాలి. ఈ మిశ్రమం తల చర్మంలోని మృతకణాలను తగ్గించడంతోపాటు జుట్టు కుదుళ్లకు పోషణనిచ్చి సహజమైన మెరుపును అందించడంలో సహాయపడుతుంది.

**పెరుగు లేదా తేనె..**

పెరుగుతో నిమ్మరసం కలిపి వాడటం కూడా చుండ్రును తగ్గించేందుకు మంచి మార్గంగా చెప్పవచ్చు. రెండు టేబుల్ స్పూన్ల పెరుగులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మృదువైన షాంపూతో తలస్నానం చేయాలి. పెరుగులోని సహజ ఎంజైములు, నిమ్మలోని ఆమ్ల గుణాలు కలిసి చుండ్రును తగ్గించడంతోపాటు జుట్టును మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. నిమ్మరసం, తేనె కలయిక కూడా తల చర్మానికి మేలు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంలో మూడు టేబుల్ స్పూన్ల తేనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. తేనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఫంగస్ పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే తల చర్మాన్ని తేమగా ఉంచి పొడిబారడం, దురద వంటి సమస్యలను తగ్గిస్తాయి. మంచి ఫలితాల కోసం మూడు నుంచి నాలుగు రోజులకు ఒకసారి ఉపయోగించవచ్చు.

**గుడ్డు లేదా టీ డికాక్షన్..**

గుడ్డు, నిమ్మరసం మిశ్రమం కూడా జుట్టు సంరక్షణలో ఉపయోగపడుతుంది. ఒక గుడ్డును బాగా గిలక్కొట్టి అందులో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని తల చర్మానికి పట్టించి 30 నిమిషాల తర్వాత మైల్డ్ షాంపూతో కడగాలి. గుడ్డు సహజ కండిషనర్‌గా పనిచేయడంతోపాటు మృతకణాలను తొలగించి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. టీ డికాక్షన్‌తో నిమ్మరసం కలిపి ఉపయోగించడం కూడా చుండ్రును తగ్గించడంలో ఉపకరిస్తుంది. రెండు టీ స్పూన్ల టీ పొడిని అర కప్పు వేడి నీటిలో మరిగించి వడకట్టాలి. చల్లారిన తర్వాత అందులో ఒక టీ స్పూన్ నిమ్మరసం కలిపి తల చర్మానికి పట్టించాలి. సుమారు 20 నిమిషాల తర్వాత నీటితో శుభ్రంగా కడిగేయాలి.

టీలోని యాంటీ ఆక్సిడెంట్లు, నిమ్మలోని యాంటీ మైక్రోబియల్ గుణాలు కలిసి తల చర్మాన్ని తాజాగా ఉంచడంలో సహాయపడతాయి. అయితే నిమ్మరసం నేరుగా తలకు ఉపయోగించే ముందు చిన్న భాగంలో పరీక్షించడం మంచిది. తల చర్మంపై గాయాలు, ఇన్‌ఫెక్షన్లు లేదా తీవ్రమైన దురద ఉంటే ఈ చిట్కాలను ఉపయోగించే ముందు చర్మవ్యాధి నిపుణులను సంప్రదిం చడం అవసరం. చుండ్రు ఎక్కువకాలం కొనసాగినా లేదా తీవ్రమైనా వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# డిప్రెషన్, మానసిక సమస్యలకు ఉత్తమంగా పనిచేసే ఆయుర్వేద మూలికలు ఇవి..



ప్రపంచవ్యాప్తంగా డిప్రెషన్ ఒక ప్రధాన మానసిక ఆరోగ్య సమస్యగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అంచనా ప్రకారం 30 కోట్లకు పైగా ప్రజలు డిప్రెషన్‌తో బాధపడుతున్నారని వెల్లడైంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి వైద్య చికిత్సతోపాటు సమతుల ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల డిప్రెషన్ లక్షణాలు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో కొన్ని ఆయుర్వేద మూలికలు కూడా మానసిక ప్రశాంతతకు తోడ్పడతాయని చెబుతున్నారు. అయితే వీటిని తప్పనిసరిగా ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలోనే ఉపయోగించాలి.

**బ్రహ్మి, అశ్వగంధ, జటామాంసి..**

ఆయుర్వేదంలో ఎంతో పేరుగాంచిన మూలిక బ్రహ్మి. ఇది మానసిక ఒత్తిడిని తట్టుకునే శక్తిని పెంచే అడాప్టోజెన్‌గా గుర్తింపు పొందింది. ఇది మెదడులో సెరోటోనిన్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, దీంతో మనసు ప్రశాంతంగా ఉండటంతోపాటు ఆందోళన తగ్గే అవకాశం ఉంటుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అశ్వగంధ ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో విస్తృతంగా ఉపయోగించే ఆయుర్వేద మూలిక. ఇందులో ఉండే క్రియాశీల పదార్థాలు భావోద్వేగ, శారీరక అలసట వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో శరీరం, మనసు రెండూ కొంత రిలాక్స్‌గా ఉండేందుకు దోహదపడుతుంది. జటామాంసి సహజసిద్ధమైన యాంటీ-డిప్రెసెంట్, యాంటీ-స్ట్రెస్, యాంటీ-ఫటీగ్ లక్షణాలను కలిగి ఉందని ఆయుర్వేదంలో పేర్కొన్నారు. ఇది ప్రతికూల ఆలోచనలను తగ్గించి, మనసును సానుకూల దిశగా మళ్లించడంలో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

**పుదీనా..** పుదీనా లేదా పెప్పర్‌మింట్‌లో ఉండే మెంథాల్ మనసుకు చల్లదనాన్ని, ప్రశాంతతను అందిస్తుంది.

# యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి..

## ఇవి శరీరంలో ఏం చేస్తాయి.. ఎలా పొందాలి..?




ఎక్కువ కాలం ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. జీవితకాలాన్ని పూర్తిగా నియంత్రించడం మన చేతుల్లో లేకపోయినా, ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం ద్వారా అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల శరీర కణాలను రక్షించడంతోపాటు వయస్సు పెరుగుతున్న కొద్దీ వచ్చే అనేక ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా శరీరంలో వాపులను తగ్గించడం, కణాల పనితీరును మెరుగుపరచడం ద్వారా వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా తోడ్పడే అవకాశం ఉంటుంది.

**నట్స్, పండ్లు, గింజలు..**

డార్క్ చాక్లెట్, దానిమ్మ, గుమ్మడికాయ గింజలు, కొత్తిమీర, బ్లూబెర్రీస్, వివిధ రకాల నట్స్, రాజ్మా, క్రాన్‌బెర్రీస్, గోజీ బెర్రీస్, టమాటాలు వంటి ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటిని సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వివిధ అవయవాలకు భిన్న రకాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తే, లైకోపీన్ పురుషుల ప్రోస్టేట్ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఫ్లేవనాయిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. స్పిరులినా రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అలాగే టీ, కాఫీల్లో ఉండే పాలీఫెనాల్స్ కొవ్వుల ఆక్సీకరణను తగ్గించి, శరీరంలో వాపులను నియంత్రించడంలో దోహదపడతాయి. నారింజ, బెర్రీస్ వంటి పండ్లలో విటమిన్ ఎ, సి, ఇ తోపాటు పాలీఫెనాల్స్, సెలీనియం వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంతోపాటు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షించడంలో సహాయపడతాయి.

**అల్లం, యాలకులు..**

ఆయుర్వేదం ప్రకారం అల్లం అత్యంత ప్రయోజనకరమైన ఆహార పదార్థాల్లో ఒకటి. ఇందులో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె జబ్బులు, కీళ్ల నొప్పులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇది తోడ్పడుతుంది. యాలకులు కూడా ఆరోగ్యానికి మేలు చేసే సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. యాలకులతో తయారుచేసిన టీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. శరీర వ్యవస్థలను శుభ్రంగా ఉంచుతుంది. వాము గింజలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే నియాసిన్, థైమాల్ వంటి పదార్థాలు గుండె పనితీరుకు తోడ్పడటంతోపాటు సహజ తేనె..

తేనెను కూడా ఆయుర్వేదంలో అత్యుత్తమ సహజ ఆహార పదార్థంగా పరిగణిస్తారు. ఇందులో ఉండే సహజ ఖనిజాలు, జీవ ఎంజైమ్‌లు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అలాగే చర్మ ఆరోగ్యాన్ని కాపాడి వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా కనిపించేందుకు కూడా కొంతవరకు దోహదపడతాయి. అయితే ఈ ఆహారాలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయకారిగా ఉంటాయి గానీ, ఇవి ఏ వ్యాధికీ ప్రత్యామ్నాయ చికిత్స కావు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక ఆహార నియమాలు పాటించాల్సిన వారు వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహాతోనే ఆహారంలో మార్పులు చేసుకోవడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు.

# దీర్ఘకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా రోజూ పాటించాల్సిన సూచనలు ఇవే..



నేటి జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడం, ఒత్తిడి పెరగడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల గుండె సంబంధిత వ్యాధులు అన్ని వయసుల వారిలో పెరుగుతున్నాయి. చాలా మంది ఛాతినొప్పి, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ పెరిగిన తర్వాతే గుండె ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సమస్యలు వచ్చిన తర్వాత కాదు, ప్రతిరోజూ కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం అత్యంత ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. గుండె ఆరోగ్యానికి కండరాల బలం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో కండరాల మోతాదు ఎక్కువగా ఉంటే ఇన్సులిన్ నిరోధకత తగ్గడం, రక్తపోటు నియంత్రణలో ఉండటం, రక్తనాళాలు గట్టిపడే ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కండరాలు కేవలం శరీర బలానికే కాకుండా గుండెను రక్షించే అవయవంలా కూడా పనిచేస్తాయి.

**వీఓ2 మ్యాక్స్ అంటే..**

వ్యాయామ సమయంలో శరీరం ఉపయోగించగలిగే గరిష్ట ఆక్సిజన్ పరిమాణాన్ని వీఓ2 మ్యాక్స్ (ూా2 మీఖఇ)గా పిలుస్తారు. ఈ స్థాయి ఎంత ఎక్కువగా ఉంటే గుండె, ఊపిరితిత్తుల పనితీరు అంత మెరుగ్గా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీఓ2 మ్యాక్స్ మెరుగ్గా ఉండటం వల్ల శారీరక సామర్థ్యం పెరగడం, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటం, ఎక్కువకాలం ఆరోగ్యవంతమైన జీవితం గడిపే అవకాశం పెరుగుతుంది.

# కంటి సమస్యలు ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే..



కళ్లు పొడిబారడం (డ్రై ఐ సిండ్రోమ్) ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న సాధారణ సమస్య. ఎక్కువసేపు కంప్యూటర్, మొబైల్ స్క్రీన్‌లను చూడటం, ఏసీ గదుల్లో ఎక్కువ సమయం గడపడం, వయస్సు పెరగడం, కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా పోషకాల లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. దీనివల్ల కళ్లలో మంట, ఎర్రబడటం, మసకగా కనిపించడం, కనురెప్పలు అతుక్కుపోయినట్లు అనిపించడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. అయితే కొన్ని సహజమైన చిట్కాలు, సరైన ఆహారపు అలవాట్లు ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. కళ్ల ఆరోగ్యానికి విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం అవసరం. ముఖ్యంగా విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్యారెట్, బొప్పాయి, మామిడి, పాలకూర వంటి ఆకుకూరలు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగు కూరగాయలను ఆహారంలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కళ్లలో సహజంగా కన్నీటి ఉత్పత్తి మెరుగుపడి పొడిబారడం తగ్గే అవకాశం ఉంటుంది.

**ఈ చిట్కాలను పాటించాలి..**

కొబ్బరి నూనె కూడా డ్రై ఐ సమస్యలో కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, తేమను కాపాడే గుణాలు కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. రెండు నుంచి మూడు చుక్కల కొబ్బరి నూనెను కళ్ల చుట్టూ నెమ్మదిగా రెండు నుంచి మూడు నిమిషాలు మసాజ్ చేసి, చర్మం పూర్తిగా పీల్చుకునే వరకు వదిలేయాలి. అయితే నూనె నేరుగా కంట్లో పడకుండా జాగ్రత్త వహించాలి. కీరదోస ముక్కలను కళ్లపై ఉంచడం కూడా ఉపశమనం కలిగించే చిట్కాల్లో ఒకటి. చల్లగా ఉంచిన కీరదోస ముక్కలను 15 నిమిషాల పాటు కళ్లపై ఉంచితే మంట, దురద, ఎర్రదనం తగ్గడంలో సహాయపడుతుంది.

# లేటు వయస్సులో గర్భం దాల్చాలని చూస్తున్న మహిళలు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయాలు ఇవే..



ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్వావలంబన, ఆలస్య వివాహాలు వంటి కారణాల వల్ల చాలా మంది మహిళలు 30 ఏళ్ల తర్వాత గర్భం దాల్చాలని నిర్ణయించుకుంటున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వయస్సు పెరుగుతున్న కొద్దీ సంతానోత్పత్తి సామర్థ్యంలో సహజంగానే మార్పులు వస్తాయని నిపుణులు చెబుతు న్నారు. అందుకే ఆలస్యంగా మాతృత్వాన్ని ఎంచుకునే మహిళలు ముందుగానే సరైన అవగాహనతో నిర్ణయం తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. మహిళ జన్మించినప్పుడే ఆమె జీవితాంతం ఉండే అండాల సంఖ్య నిర్ణయం అవుతుంది. వయస్సు పెరిగే కొద్దీ ఈ అండాల సంఖ్య మాత్రమే కాదు, వాటి నాణ్యత కూడా క్రమంగా తగ్గుతుంది. సాధారణంగా 20 ఏళ్ల ప్రారంభంలో ఉన్న మహిళలకు ప్రతి నెల గర్భం దాల్చే అవకాశం 25 నుంచి 30 శాతం వరకు ఉంటుంది. అయితే 30 ఏళ్ల తర్వాత ఈ సామర్థ్యం తగ్గడం ప్రారంభమవుతుంది. 35 ఏళ్లు దాటిన తర్వాత ఈ తగ్గుదల మరింత వేగంగా ఉంటుంది.



## 'ది ప్యారడైజ్' నా కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ప్రాజెక్ట్

: "ది ప్యారడైజ్ చిత్రంలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. అవన్నీ బిగ్ స్క్రీన్ మీద చూసినపుడు అద్భుతమైన అనుభూతి కలుగుతుంది" అని ఆ చిత్ర హీరోయిన్ కయాదు లోహార్ స్పష్టంచేశారు. నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కయాదు లోహార్ పాత్రికేయులతో సినిమా విశేషాలను పంచుకున్నారు. ఆ వివరాలేమిటో ఆమె మాటల్లో...-"ఈ సినిమాలో సుబ్బలక్ష్మి పాత్రలో కనిపిస్తాను. అయితే అందరూ సుబ్బు అని పిలుస్తుంటారు. జడల్ జర్నీలో లవ్ పార్ట్‌నర్‌గా కనిపిస్తాను. అలాగే నాకంటూ ఒక జర్నీ ఉంటుంది. అది చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. నాది చాలా పెర్ఫార్మెన్స్ స్కోప్ ఉన్న పాత్ర. అలాగే కథలో చాలా కీలకమైన పాత్ర. సుబ్బు క్యారెక్టర్ గురించి అప్పుడే ఎక్కువ రివీల్ చేయకూడదు. నేను చేసిన పాత్రలన్నిటికీ ఇది చాలా డిఫరెంట్. నాని, శ్రీకాంత్, అనిరుద్ కాంబినేషన్ తో కలిసి ఇలాంటి పెద్ద ప్రాజెక్ట్ లో భాగం కావడం గొప్ప ఎక్స్‌పీరియన్స్‌నాని జర్నీ ఎంతో స్ఫూర్తిదాయకం : 'డ్రాగన్' సినిమా చూసిన తర్వాత నేను ఈ క్యారెక్టర్ చేయగలనని శ్రీకాంత్ బిలీవ్ చేశారు. కథ చెప్పారు. తర్వాత లుక్ టెస్ట్ చేసి ఓకే చేశారు. ఇది నా కెరీర్‌లో చాలా పెద్ద ప్రాజెక్ట్. ఈ సినిమాలో నాని జడల లుక్ తో కనిపిస్తారు.

# సూరి 'మండాడి' సెన్సేషన్..

## రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చినట్టు నిర్మాతల అధికారిక ప్రకటన




తమిళ నటుడు సూరి కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'మండాడి' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే ఈ సినిమా రూ.100 కోట్ల వసూళ్ల మార్కును దాటినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్మంట్ సంస్థ తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడించింది. అన్ని ప్రాంతాల్లో ప్రేక్షకుల నుంచి లభించిన ఆదరణతో 'మండాడి' రూ.100 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టిందని నిర్మాతలు పేర్కొన్నారు. ఈ నెల 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మండాడి'కి తొలి రోజు నుంచే మంచి స్పందన లభించింది. కథ, నటీనటుల పర్‌ఫార్మెన్స్, తీరప్రాంత జీవనశైలి, సముద్ర నేపథ్యంలో తెరకెక్కించిన సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయని చిత్ర బృందం చెబుతోంది.కొత్త సినిమాలు చూడండి

ముఖ్యంగా సాధారణ కమర్షియల్ కథలకు భిన్నంగా సముద్రంలో జరిగే పడవ పోటీలను ప్రధాన అంశంగా తీసుకోవడంతో పాటు.. తీరప్రాంత ప్రజల జీవన విధానం, వారి సంప్రదాయాలు, భావోద్వేగాలు, పట్టుదల, పోరాటాన్ని కథలో భాగంగా చూపించడం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. రూ.100 కోట్ల వసూళ్ల మైలురాయిని అందుకున్న సందర్భంగా నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్మంట్ స్పందించింది. 'మండాడి' చిత్రానికి ఇది గొప్ప విజయదినమని పేర్కొంటూ.. ఈ ఏడాది విజయవంతమైన చిత్రాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచిందని తెలిపింది. అన్ని ప్రాంతాల్లో సినిమా విజయాన్ని అందుకోవడం ప్రేక్షకుల విజయమని నిర్మాతలు పేర్కొన్నారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'మండాడి'లో సూరికి జోడీగా మహిమా నంబియార్ నటించింది. సుహాస్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రతి పాత్రకు కథలో ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు పాత్రలను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సూరి ఇప్పటికే నటుడిగా విభిన్న పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే కథానాయకుడిగా ఆయన చేస్తున్న చిత్రాల్లో 'మండాడి' ప్రత్యేకంగా నిలిచిందని అభిమానులు చెబుతున్నారు. ముఖ్యంగా సముద్రం, పడవ పోటీలు, తీరప్రాంత జీవితం నేపథ్యంలో సాగే కథలో సూరి నటన సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది.

'మండాడి' చిత్రానికి మదిమారన్ పుగళేంది దర్శకత్వం వహించారు. సాధారణంగా ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేని తీరప్రాంత జీవన ప్రపంచాన్ని కథకు నేపథ్యంగా తీసుకుని.. అక్కడి ప్రజల భావోద్వేగాలు, వారి జీవిత పోరాటాలు, సముద్రంతో వారికి ఉన్న అనుబంధాన్ని దర్శకుడు తెరపై ఆవిష్కరించారు.

## 'జార్జ్ క్రిష్' హీరోయిన్‌ను ఫైనల్ చేసిన శ్రీనువైట్ల..!

బైకర్ తర్వాత టాలీవుడ్ హీరో శర్వానంద్ నటిస్తోన్న మూవీ 'జార్జ్ క్రిష్' (+వశీతీస్త్రవ ఖతీఱంష్ట్ర). శ్రీను వైట్ల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీ ఫస్ట్ గ్లింప్స్ సెప్టెంబర్ 24న లాంచ్ కానుంది. ఈ మూవీలో హీరోయిన్‌గా ఎవరు కనిపించబోతున్నారనే సస్పెన్స్‌కు తెరపడింది.కపుల్ ఫ్రెండ్లీ ఫేం మానస వారణాసి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం 2027 సంక్రాంతి బరిలో దిగనుంది. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.౹ూఱ౦ సమర్పిస్తున్న ఈ మూవీకి అజయ్ సుంకర సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నాడు.

టాలీవుడ్ ప్రేక్షకులు శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్ మెంట్‌ను మిస్ అయి చాలా కాలమే అవుతుంది. లాంగ్ గ్యాప్ తర్వాత గట్టి కమ్ బ్యాక్ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతున్న శ్రీను వైట్ల మరి జార్జ్ క్రిష్‌తో ఎలాంటి వినోదాన్ని పంచబోతున్నాడన్నది క్యూరియాసిటీ పెంచేస్తోంది. శ్రీనువైట్ల సినిమా అంటే హీరోయిన్ పాత్రలు



స్పెషల్‌గా ఉంటాయని తెలిసిందే. మరి ఇందులో మానస వారణాసిని ఎలా చూపించబోతున్నాడని చూడాలి

## సరికొత్త ప్రేమానుభూతిని పంచే 'ఏమో ఏమో ఇది'

యువతను అలరింపజేసే ఆహ్లాదకరమైన ప్రేమకథా చిత్రంగా తెరకెక్కుతున్న 'ఏమో ఏమో ఇది' విడుదల తేదీ ఖరారైంది. రోషన్ మేక, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని 2026 అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ శీతాకాలంలో ప్రేక్షకులకు ఓ సరికొత్త ప్రేమానుభూతిని అందించేలా ఈ సినిమా సిద్ధమవుతోందని వారు తెలిపారు.హిట్ ఫ్రాంచైజీతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందుకున్న రచయిత, దర్శకుడు శైలేష్ కొలను తొలిసారి ఇలాంటి ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.



తనదైన థ్రిల్లర్ కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన ఈ చిత్రంతో పూర్తిగా భిన్నమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించబోతున్నారు. రోషన్ మేక, ప్రీతి ముకుందన్‌ల ఫ్రెష్ పెయిర్ ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన 'ది ఫస్ట్ బ్రీజ్ ఆఫ్ ' ఏమో ఏమో ఇది' వీడియోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన రావడంతో ఈ వీడియో సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.

## అదరగొట్టేసిన రష్మిక మందన్నా..

### - టాక్ ఆఫ్ ది టౌన్‌గా మైసా టీజర్ వ్యూస్



కన్నడ భామ రష్మిక మందన్నా తొలిసారి యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవువూ సినిమాపై అంచనాలు పెంచేస్తుందని తెలిసిందే. ఇక రెండు రోజుల క్రితం లాంచ్ చేసిన టీజర్ రష్మిక మందన్నాలోని మరో యాంగిల్‌ను చూడబోతున్నట్టు చెప్పేస్తుంది.

డీగ్లామరైజ్‌డ్‌గా యాక్షన్ అవతార్‌లో గూస్‌బంప్స్ తెప్పించే యాక్టింగ్‌తో అదరగొట్టేస్తుంది. మైసా టీజర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది. టీజర్ లాంచ్ చేసిన కొన్ని గంటల్లోనే 25 మిలియన్లకుపైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలుస్తోంది. రష్మిక మందన్నా ఊహించని లుక్‌లో అదరగొట్టేస్తూ.. విజయశాంతిని గుర్తుకు తెస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు మూవీ లవర్స్.

ఈ మూవీలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని టీజర్‌తో తెలిసిపోతుంది. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడు. డెబ్యూ డైరెక్టర్ ఎంట్రీతోనే బాక్సాఫీస్‌ను షేక్ చేయడం పక్కా అని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి.



## ది ప్యారడైజ్ ప్రీమియర్ షో టికెట్లు అందుబాటులోకి..

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది ప్యారడైజ్' ఈనెల 24న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. చిత్రం విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించగా తాజాగా ప్రీమియర్ షోల టికెట్లను కూడా బుకింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్రత్యేక ప్రదర్శనలకు సంబంధించిన టికెట్ ధరలను తెలంగాణలో రూ.500, ఆంధ్రప్రదేశ్‌లో రూ.400గా నిర్ణయించారు. 'దసరా' వంటి భారీ విజయం తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు, అభిమానుల నుంచి విపరీతమైన క్రేజ్ కనిపిస్తోంది.